The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

102750

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౪-౦-౦ అర్థ ,, ,, ౩-౧౨-౦ విడి ప్రతిక ౦-౧-౪	హైదారాబాదు, (దక్కన్.) **GOLKONDA PATRIKA** HYDERABAD, Dn.) MONDAY 9-4-1934	ఒక వారము తరువాత ప్రాతిపత్రిక కోరినచో దాని వెలకు పరిమితి లేదు.

సంపుటము ౧ } శా. శ. ౧౮౫౫ శ్రీభావనామసం॥ చైత్ర బ॥ ౧౦ సోమవారము ౯-౪-౧౩౪౩ ఫ { సంచిక ౬౦

వేరుసెనగ ఉపయోగములు

సాధనవస్తువులవలన లభించునాహారము తదితరములవలన లభించదు. సాధారణముగా సాధారణవస్తువులను అమూల్యమగు బంగారముగా జేయుట రసాయనశాస్త్రవేత్తల హస్తగతమైయున్నది. వేరుసెనగను అమెరికా దేశమునందును, ఇంగ్లాండు దేశమునందును పరిశోధనచేసి అనేక క్రొత్తరకములను నూతనమగు ఉపయోగకరములను సృష్టించుచున్నారు. అమెరికాదేశము నందలి శాస్త్రవేత్తయగు జార్జికార్వర్ అనువాడు వేరుసెనగ ఉపయోగములను గురించి విపరీతముగ పరిశోధించియున్నాడు. [illegible] గొప్ప ఆహారమనియు, నూరువిధములకన్న యెక్కువ రకముల పదార్థముల ఉపయోగకరమైనదనియు నుడివియున్నారు. ౧ రాత్తల్ గోమాంసమునకెంతటి బలముగలదో అంతకు రెట్టింపు బలము ఒకరాత్తల్ వేరుసెనగలకు గలదని ఆతడు నిర్ధారణ చేసియున్నాడు.

ఒక స్త్రీ తన ప్రత్తితోటలలో వేరుసెనగ [illegible] పోవుచున్నదని ప్రొఫెసర్ కార్వర్‌తో చెప్పుకొనెనట. అప్పటినుండియు ఆమహానీయుడు వేరుసెనగ పైరు చేయుటనుగూర్చి యోచించుటకు ప్రారంభించెను. వేరుసెనగ పైరులో మంచి లాభమున్నదని తోచినవెంటనే పరిశోధన గడించెను. క్రొంత కాలములో ప్రాముఖ్యము గలుగుటకు పైరుచేయుటకు [illegible] అమెరికాలో వేరుసెనగ ఉత్పత్తి చేయుటకు ప్రొఫెసర్ కార్వర్ అనుమహానీయుడు కారణభూతుడగుచున్నాడు. అతనియొక్క పరిశోధనా ఫలితములవలన నేటికి మనకింతయు వేరుసెనగయొక్క ఉపయోగములు సువిదితములయ్యెననుట నిర్వివాదాంశము. అమెరికాదేశమునందు నిరుపయోగకరంబని గణింపబడుచుండిన వేలకొలది యెకరము భూమిలో ప్రస్తుతము వేరుసెనగను పైరుచేసి గొప్పలాభమును అనుభవించుచున్నారు.

వేరుసెనగ పైరు చేయుటవల్ల నేలలకొరకు కావలసిన 'నైట్రోజను' అను పదార్థమును ఆకసమునుండి ఆకర్షించి భూమిలో మిశ్రము చేయుటవలన సారవంతములై యితరసస్యములకు గూడ అనుకూలములగుచున్నవి. దీనివలన వ్యవసాయవృద్ధికి అనేకలాభములు కల్గుచున్నవి.

ఒక గిన్నెడు వేరుసెనగ గింజలనుండి ఆవుపాలకంటె శ్రేష్ఠమగు ఒక పైంటు పాలను ఉత్పత్తి చేయవచ్చును. ఆపాలను కాఫీ, తేయాకు కషాయమునకు ఉపయోగించుకొనవచ్చును. వేరుసెనగనుండి ౨౪ విధములగు ప్రాతఃకాలాహారములును, రెండువిధములగు పిండియు, నూనెలును, పశుగ్రాసముల కత్యంతోపయుక్తమగు నాల్గువిధముల ఆహారములను తయారుచేయవచ్చునని ప్రొఫెసర్ కార్వరు నుడివియున్నాడు. ఔషధముల కెంతమాత్ర ముపయోగించవచ్చునో యనంతమును పరిశోధించుచున్నాడు. వేరుసెనగ విత్తనములపైనున్న సన్నని పొరనుండి 'క్వయినా' తయారు చేయవచ్చునట. ఆవుపాలలో నుండు క్రొవ్వుకంటె [illegible] ఎక్కువగను, దానియందుండు నీటిలో [illegible] ఒక్క భాగమున్న వేరుసెనగ పాలలో నుండుటవలన సాధారణముగా పాలకుబదులు వేరుసెనగపాలు ఉపయోగించుచో [illegible] అపాలనుండియే పెరుగు మొదలగువానినిగూడ తయారుచేయవచ్చును. వ్యాధిగ్రస్తులకీపాలు మిక్కిలి ఉపయోగకరముగా నుండును.

తొమ్మిది విధములైన మట్టిరంగులున్న 19 విధములగు చర్మరంగులును, మెటల్ పాలిష్, క్రొవ్వు, సబ్బులు, సిరా, గ్లిజరిను క్వయినా మున్నగువానిని వేరుసెనగనుండి జేయవచ్చును. వేరుసెనగ మొక్కమీద మానవ సమూహమునకు కావలసినంత [illegible] యొక్కువ యుపయుక్తమైయున్నదని ప్రొఫెసరు కార్వరుగారు తలంచుచున్నారు. 25 సంవత్సరముల పూర్వము వేరుసెనగను పైరుచేయుటవలన ఎక్కువ రాబడి లభించునని పరిగణింపబడెను.

నేడు సాలునకు 220 లక్షల పుట్లు పండుచున్నది. సంవత్సరమునకు వేరుసెనగనుండి 70 లక్షల [illegible] వెన్నయు 80 లక్షల గాలనుల నూనెయును తీయుచున్నారు. గతసంవత్సరము అమెరికా సంయుక్త పరగణాలలో ప్రత్యేకించి ౧౪ [illegible] వేరుసెనగను విశిష్టముగా ఉపయోగించినట్లు తెలియుచున్నది. అమెరికాదేశమునందె వేరుసెనగను ఉపయోగించుటకు పలువిధములలో [illegible] ఇండియాలో వేరుసెనగ ఉత్పత్తి [illegible] ఇటుల వేరుసెనగనుండి పాలు తయారుచేయుటయైన లక్షలకొలది [illegible] దేశములో యింకను [illegible] లేదు.

అమెరికాలో [illegible] ఇండియాలో [illegible] వేరుసెనగను ఉపయోగించుటకు ఇండియాదేశము [illegible] మనకేమో శాస్త్రవేత్తల ప్రయత్నములవలన [illegible] ము. ప్రతిపక్షమంత్రులయాధిపత్యములు మున్నగువారు [illegible] పాటుబడుటచే ఇండియా దినదినమునకు బీదరికములో మునిగిపోవుచున్నది ఇండియాలో కోట్లకొలది [illegible] మంది విదేశీయులయొక్క [illegible] బొందుచున్నారు [illegible] ఇండియాయొక్క పరిశ్రమలలోను విద్యయందును గృహపరిశ్రమయందును వారి లక్ష్యమును కొంత యుపయోగించియున్నచో ఇండియా యింతటి [illegible] మైన స్థితిలో నుంచుట దుర్లభము.

"కృషీవలుడు"

నిజాంరాష్ట్రపు కైఫీయతు

చిదంబరశాస్త్రి కవిలె

(సంపాదకుడు — చిత్రగుప్తుడు)

౩

జాబు (నం) 3.

కొవ్వూరు, తే ౧౩-౭-౩౩

చి॥ యం. చిదంబరయ్యకు విరాజిల్లు వినయుల అప్పయ్యశాస్త్రి అనేక ఆశీర్వచనములు చేసి వ్రాయునది. మన [illegible] తే ౯-౭-౩౩ వ వ్రాసినజాబు చేరినది. [illegible] అమ్మ అయ్యగారు చాల చింతించినారు. మాకందరికంతా [illegible] ప్రదేశములో ఏమిన్ని లోకానుభవంలేని పిల్లవాడింకా నేమేమి అవస్థపడునోనని బెంగపోయింది. నేను ధైర్యంచెప్పినాను. [illegible] ఆ రాజ్యంలో మనవాళ్లు సౌఖ్యంగా [illegible] చాలా కష్టములని వింటూవుంటిమి కదా. [illegible] నిర్భయముగా వెళ్లినావు. ఇప్పుడెట్లా పరిస్థితులున్నవో [illegible] అక్కడ ఎవరు అప్పు [illegible] అక్కడివేమాలు [illegible] వ్రాయుచున్నావు. [illegible] ఇట్టివ్రాయుచుండగలవు. మేమంతా క్షేమంగా వున్నాము. నీ క్షేమాలు వ్రాస్తువుండేది

ఇట్లు

అప్పయ్యశాస్త్రి

చిదంబరశాస్త్రి

3 వ జాబు

హైదరాబాదు తే ౧౫-౭-౩౩

శ్రీ శ్రీ అన్నయ్యగారికి అనేక నమస్కారములు. ఉ॥ శుభ తర్వాతను తమజాబు తే॥ ౧౩-౭-౩౩ నాటిది నాకు చేరవున్నది. తమకు ఇదివరలో వ్రాసిన ప్రకారము రెండవదినము నుదయము ప్రతాపరెడ్డిగారి యింటికి వెళ్లితిని. ప్రాగ్ద్వారమున [illegible] వారివద్ద ఒక హేజిమెంటుగారు [illegible] కూర్చుండిరి. [illegible] గుంటూరు ప్రాంతమువారని తెలియుచున్నది. ఆయన కొంచము పొడుగరి మనిషి. గోలకొండపత్రిక మేనేజరుగా ఇటీవలనే ఏర్పాటు అయినారట. వారికి రెడ్డిగారే [illegible] విషయములు చెప్పుచుండిరి. నన్ను జూచి ఎవరు మీరు ఎక్కడవచ్చినారు. అని విచారించిరి. హనుమంతరావు గారు వ్రాసినజాబు చేతికిచ్చితిని. జాబులోపలవుతలను చూడకుండగానే పైఅక్షరములుచూచి "హనుమంతరావుగారివద్దనుండి వచ్చినారా! సరే కూర్చోండి మాట్లాడుదాము గాని" అని మేనేజరుకేవో రెండుమాటలుచెప్పి పంపివేసిరి. తర్వాత జాబు చదువుకొనిరి. రెడ్డిగారుకూడ కొంచెము లావుపాటి మనిషే. కాని పంటలవారికి [illegible] యింకను కాల్పలేదు. [illegible] ప్రొఫెసర్ నగను [illegible] పిలుచుచుండిరి గాని ఎవరి విషయమునకున్నది వారికి క్రిందరెండు పండ్లు పోయినట్లున్నది. పంతులవారికిచ్చిపెద్దపంప్పడి రెడ్డిగారికి క్రిందిపండ్లు [illegible] పంతులంగారు చాలా వినాశకరమైతే రెడ్డిగారు చాలా తొందరమను [illegible] జాబుచూచుట అరనిముషము కూడా పట్టలేదు. [illegible] జాబును తర్వాతనన్ను చూచారు "సరే! అయితే నావలన మీకేదైనా ఉపకారమేమున్నది?" అన్నారు అందియు మీతోనే కావలసియున్నదండి— పంతులవారు మీవిషయమై చాలా చాలా చెప్పినారు. తప్పకుండా సహాయము చేయగలరని ధైర్యము చెప్పినారు. "అవ్వ దయ మేము" [illegible] చెప్పుతూవుంటిని. కాని నాకథను పూర్తిచేయనీయక "సరే! ఆకథతో యేమి ప్రయోజనముండి, నాతో ఆవశ్యకమైనయుంటే యింతదూరము వచ్చినందుకు నాకు విద్యాశాఖలో యెవ్వరును పరిచయములేరే! మీరెందుకు నావద్దకు వచ్చి ప్రయాసపడుచున్నారు ఇంకెక్కడనైన ప్రయత్నం చేసుకోండి" అని ముక్కుసూటిగా తీవ్రముగా చెప్పినారు. నా ఉత్సాహమంతయు భంగమైపోయినది. ఏమిన్ని అనకుండా ఆలోచనలో మునిగిపోయిన నాకళ్ళను వెంటనేవారు గుర్తుపట్టినారేమో మరల "ఎట్లా అన్నారు, మీకు తెలిసినవారి అక్కడ కల్పించి పదిమాటలు ప్రస్తావించుకొనుటకంటే పుష్కలంగ వెంటనే చెప్పితే బాగుండునుగదా! అయినను నామిత్రులు రామకిషన్‌రావు వకీలుగారు ఇక్కడనే సమీపములోనే యున్నారు. వారికి కొందరు విద్యాశాఖవారు పరిచయస్థులు కలరు వారికి జాబు యిస్తాను. వారిని చూడండి. ఏదైన సహాయము జరుగును" అన్నారు. "సరే అటులే వ్రాయండి" అన్నాను. రెడ్డిగారు మాటలో ఎంతతొందరో వ్రాతలోను అంతతొందరే. వారు చేతితో [illegible] ఇంతలోనే వారు [illegible] లేరు. ౧౦ దినములకు గాని రారు. శరీరము జబ్బుచేసి స్వగ్రామమునకు వెళ్లినారు. వారు వచ్చినతరువాత యిదే [illegible] అని వ్రాసినజాబు చేతికిచ్చినారు. సరే అని వారితో సెలవుతీసికొని బసకు వెళ్లిపోయితిని. మొత్తముపై స్థానికాంధ్రుల సహాయము దొరకుట దుర్లభము. మద్రాసు బ్రిటిషు ఇండియా ఆంధ్రులు కొందరు విద్యాశాఖలో చాల గొప్పపదవులలో యున్నారట. వారిని కలుసుకొనుటకూడ శక్త్యానుసారంగా ప్రయత్నింతును. చి॥ అమ్మగారికి నావిషయమై కలవరపడవద్దని చెప్పగలరు. నేను ఖులాసాగా వున్నాను. సూరయ్యగారి యింటివద్దనే ఒక అయ్యరు హోటలున్నది. అందు భోజనము చేయుచున్నాను. అయ్యర్ల హోటళ్లు హైదరాబాదులోకూడ వీధివీధికి నాలుగైదు కనబడుచున్నవి.

ఇట్లు

విధేయుడు

యం. చిదంబరశాస్త్రి

జిల్లాల వార్తలు

వకీలుగారి హత్యా ప్రయత్న విచారణ

జటప్రోలు సంస్థానం న్యాయస్థాన వార్తలు

సాక్షి విచారణ జరుగుట

(మా విలేఖరి)

కొల్లాపురం ౨౭-౫-౩౪.

శ్రీయుత చక్రవర్తి నరసరాజ వకీలు హైకోర్టుగారిపై [ప్రథమ క్లాసు మేజస్ట్రేట్] అదాలతు ఫౌజ్దారి దర్బారు లో ప్రవేశపెట్టబడిన „హిమ్లేబర్జా" దరఖాస్తు విచారణ నేడు జరిగినది. పాదాపు ఇద్దరు సాక్షులు విచారింపబడిరి. అందులో పెద్దరు మాలవారల సాక్ష్యము, మిస్టర్, కె. శ్రీరాములు శర్మగారు అదాలతు మున్సిఫ్ గారి సాక్ష్యము చాలాముఖ్యవిషయములను వెల్లడించుచుండెను. అపై శ్రీరాములుగారి సాక్ష్యము అతిరహస్యములను వెల్లడించెను. ఆసమయమందు మూగియున్న జనులందరు ఈవిచారణ జరుపబడుటకై కాను ముందింకెందరు ప్రత్యాక్షులు సుళికావలయునో, ఇందరికి సక్కగ పనిచేయుచు నలంకరింపవలసి యున్నదోయని తలంచుచుండిరి.

ప్రతాపరుద్ర గ్రంధాలయోద్ధరణ

నిజామాబాదు (దక్కను)

ఈగ్రంధాలయము సుమారు ౧౦ సంవత్సరముల క్రింద స్థాపింపబడెను. కొర్యదర్శిగారు చాల కష్టపడి గ్రంధాలయమును వృద్ధికి తెచ్చిరి. ౧౩౪౨ ఫసలీలో వారు మార్చబడిరి. వారుపోవునపుడు మరియొక జిల్లాకు గ్రంధాలయపు ధనమున్ను కొన్నిగ్రంధములున్ను వెంటతెచ్చి చెప్పించుకొనుచు వెళ్లిరి. వారుపోయిననుపరి ధనసహాయము లేక గ్రంధాలయము మూయబడెను.

ఇప్పుడిప్పుడే, అనగా ౧౩౪౩ ఫసలీలో, కొందరము మిత్రులముకలిసి గ్రంధాలయము నుద్ధరించవలెనను యభిలాషచే దానిని మరల ఇప్పుడాను ౧౩౪౩ ఫసలీలో మరల స్థాపించినాము.

పత్రికలు

విలయపు సొమ్మునుండి ఈక్రింది పత్రికలు తెప్పింపబడుచున్నవి.

(౧) గోలకొండపత్రిక	తెనుగు	అర్ధవార
(౨) కృష్ణాపత్రిక	,,	వార
(౩) రహబర్ దక్కను	ఉర్దూ.	దినపత్రిక
(౪) హైదరాబాద్	,,	వారపత్రిక

దానము చేయబడుచున్న పత్రికలు

(౧) సత్సంగత్, (ఉర్దూ, మాస) శ్రీయుత నందకిశోరుగారు మునాజరు చౌటిన.

(౨) సాహేబు; (ఉర్దూ, మాస) శ్రీయుక్తాౢరెడ్డిగారు వకీలు.

(౩) చిత్రమయజగత్ (మహారాష్ట్రీయ మాస) శ్రీయుత ఆనందరావుగారు ఖజానేదారుమహేశ్వరముయము.

(౪) స్వాధినభారత్, (హిందిదైన) శ్రీగంగారెడ్డిగారు

(౫) శ్రీ(సెన్సు) (ఇంగ్లీషు దైన) శ్రీయుత హనుమంతరావుగారు విద్యార్థి

(౬) వినోదిని (తెనుగు మాస) శ్రీయుత వి. వి. నర్సింహారావుగారు

(౭) ఆరోగ్యప్రకాశిక (తెనుగు మాస) వి. సా. జిల్లా ఫోటోగ్రాఫరు వకార్యదర్శి.

(౮) నర్సులరాణి (తెనుగుమాస.) శ్రీయుతనర్సింగరావుగారు విద్యార్థి.

౨౮-౫-౪౩ ఫ. నిజామాబాదు } ఇట్లు ఎల్. గంగారెడ్డి. (సహాయకార్యదర్శి)

సహాకారసభ ఆగిపోవుట

మంగలిలో ౯, ౯. ఖుర్దాదులలో జరుగునని ప్రకటింపబడిన ఈసభ కొన్నికారణముల వలన మారిపోయినది. కమక ౨౯-౩౦ ఖుర్దాదులలో జరుగగలదని ఆహ్వానసంఘము వారు తెలుపుచున్నారు.

జిల్లాలలో ప్లేగుతగ్గుట

మహబూబునగరము, యాదగిరు గ్రామములలో ప్లేగు వలన అడవిలో నివసించు చుండినవారు ప్లేగుతగ్గినందున స్వగృహములకు వచ్చినారు.

భువనగిరి వార్తలు

(స్వకీయ విలేఖరి)

అమ్మవారి పండుగల వెట్టి

ఈ భువనగిరియందు రెండుమూడు మాసములనుండి అమ్మతల్లిబాధ విస్తారముగానున్నది. పిల్లలు పెద్దలు అనేకులు మరణించిరి. గ్రామాధికారులైన పటేలుపట్వారీలు అమ్మవారుపండుగ కొలువవలయునని చెప్పి గ్రామముపైన రెండుమూడువందల రూపాయలు వసూలుచేసిరి. తెండ్రను పంబళ్లను పిలిపించి ధూం ధాంతో కోళ్ల గొర్రెల మేకల దున్నపోతుల బలులనిచ్చిరి. వికృతవేషవారులను సాగదోలిరి అనేకులు శివమెత్తి వెట్టి కేకలతో నృత్యములు చేసిరి. అన్నియు సక్రమముగా సమాప్తి బొందెనుకాని అమ్మవారికి శాంతి కలుగలేదు, కరుణరాలేదు. నా పేరుతో అన్యాయముగా అమాయకజంతువుల గొంతులుకోసి పొట్టబెట్టుకొనినందుకు దేవరు ఆగ్రహమునవేశమైనట్లు మరింతబలముగా ప్రబలుచున్నది. ఇట్టిఅనుభవములచేతనైన ప్రజలు తమ మూడనమ్మకముల మాని ఇట్టి ఘాతుక కృత్యముల విడిచి, ప్రతివాడయందు భజనమందిరముల నేర్పరచి శాంతి పూజలనే నుటమేలని తెలసిక పెద్దమనుష్యులనుకొనుచున్నారు.

కొండమీరాది సన్యాసి పలాయనము

ఈ భువనగిరికి తూర్పునమున్న రఘునాథుకస్వామి గుట్టపైన ఒక సన్యాసి దాదాపు సంవత్సరమునుండి నివాసమేర్పరచుకొని యుండెను గ్రామములోని భక్తులనేక స్వాములవారికి పళ్లులు, ఆకులు, పోగాకు, బెల్లపు రొట్టెలతో సహా సర్వము పంపించుచుండిరి. స్వాములవారు ౧౨ సంవత్సరములవరకు ఈ కొండ దిగమనియు, మౌనముతో ధ్యానములోనుండునని యును గోడపై వ్రాసి పెట్టిరి. కాని దయ్యము ధూతము పోలిన వారికి ధీమారు మనుష్యులను ఘాంధ్రాయని విభూతిబొట్టుపెట్టి తీర్థము పెట్టుచుండిరి. గుట్టపై కొంటరిగా నుండుచే స్వాములవారి ప్రఖ్యాతి దూరముగ పోయెను. ఆ పదగలవారల్ల రాబట్టిరి. స్వాములవారి అదృష్టమేమోకాని రేడు పళ్ళుకూడ ఫలితము కాలేదు, ఇక యిచ్చటనుండిన తమకేదు ప్రతిష్ఠలకు భంగము కలుగునని తానివరకు సంపాదించిన దుడ్డు మూగ్యాని చేతబట్టుకొని యెచ్చటికో పలాయనము చెప్పిరి. అనంతగిరి గుట్టలకేకి వెళ్లెనని వదంతి. ఇచ్చటి అమాయకులైన భక్తులు ఇకముందిలాటి సన్యాసుల నమ్మరాదనుకొనుచున్నారు.

శ్రీరామనవమి మహోత్సవము

(మా విలేఖరి)

పెరమాండ్లసంకీస; ౧-౩-౪౩:—

వరంగల్ జిల్లా మానుకోట తాలూకాలో చేరినగ్రామం పెరమాండ్లసంకీసలో చైత్రశుక్ల ౯ అరోజున శ్రీరామనవమి మహోత్సవము ౧౦ రోజులు అత్యవైభవముతో జరిగినది. హరికథాకాలక్షేపములు జరిగెను. చుట్టుపట్టు గ్రామములనుండి అనేకజనులు కల్యాణమహోత్సవమును కుదయచేసిరి. కల్యాణము మహోత్సవములో అలజనిడితేకుండ యాత్రికులకందరికి రామదర్శనము చక్కగా లభించునట్లు యేర్పాటు గావింపబడెను. ఈసంవత్సరం పోలీసులు పటిగానే వసూలుచేసిరి. మహారాజా ప్రతాపగిర్జి బహాదర్ గారు దయచేసినవారు అక్కాలగడి లోఅలివైభవము గా వచ్చింప్రవేశజరిగెను. ప్రతిశుక్రవారం కేషవకొండ వచ్చింపునేవ హరికథ కాలక్షేపములు జరుగుచున్నవి. ఇట్టిసమసాయములను కలిగించిన శ్రీ మహారాజా ప్రతాపగిర్జిబహాదర్ గారు కడుప్రశంసనీయులు.

శ్రీమహారాజాగారు గార్లకు యీసంవత్సరము శిక్షకు నిమిత్తమై దయచేయునప్పుడు. శ్రీరామకల్యాణ మహోత్సవమునకు దయచేసినట్లు వాగర, మొదలిరి. శ్రీరాజాగారు గార్లకు రానందున వారికియుక్త దర్శనము లభించనందునకు రియోయాలు పరితపించినారు. శ్రీయుతరాజాగారిని తలవనిరోజాలేదు.

పోలీసువశమునుండి తప్పించుకొనుట

ఒకవారముక్రిందట పోలీసువశమునుండి ఒకఅనుమానితుడు తప్పించుకొనినట్లు మహబూబు నగరమునుండి తెలియుచున్నది. ముగ్గురు ఒకనేరము పరిశోధనలో అనుమానింపబడి పోలీసువారిచే నిందితులుగా నారాయణపేట మున్సిఫ్ గారివద్ద విచారణకై పంపబడిరి. విచారణ ప్రారంభమగువరకు వారిని పోలీసువశమునందే యుంచవలసినదని ఉత్తరువు గావింపబడెను. ఇట్టుంపే ఒకముద్దాయి రాత్రి సమయమున కనుజహొంది పైటికిపోయినవెంటనే తప్పించుకొని పారిపోయెను. పోలీసువారు విచారించుచున్నారు. —బులెటిన్

గుల్బర్గాదర్గాకు నూతన సౌకర్యములు

గుల్బర్గాలో ఖ్వాజాబందా నవాజ్ గారిదర్గా ప్రభుత్వమువారి వశమునకు వచ్చినప్పటినుండి దానికనేక సౌకర్యములేర్పరుప బడుచున్నట్లు "బులెటిన్" పత్రికను గుల్బర్గానుండి వచ్చినమిక వార్త తెల్పుచున్నది. ఉరుసుకుముందుగా దర్గా పహారపువర్ధము విశాలము చేయబడి పెట్రోమాక్సు లైట్లతో వెలిగించబడెను. ఈసారి సంవత్సరము నుండి విద్యుద్దీపములను (యలెక్ట్రిక్ లైట్లు) వెలిగించెదరట. రెండుదర్గాలకు మధ్యగల ద్వారనిర్మాణమును త్వరలోనే ప్రారంభింతురు.

పైఠాన్ యాత్ర

పైఠానులో ప్రతిసంవత్సరము జరుగుయాత్ర ఈసంవత్సరమును యథాప్రకారముగానే జరిగెను. కానిలోతేడున గా జాల్నాలో ప్లేగు అధికముగా నుండుటవలన జనమెక్కువగారాలేదు. యాత్రికులకు తృప్తికరముగా సౌకర్యము అమర్చబడెను. ఎల్లప్పుడునుండు పారిశుద్ధ్యక్రియ తోడుగా తాత్కాలికముగా మరియొక ఆసుపత్రి ప్రారంభింప బడెను. యాత్రికులవచ్చుజనుల సౌకర్యములకై పురపాలక సంఘాధికారులున్ను పోలీసుఅధికారులును ఎక్కువగా పాటుబడిరి. కడపటిరోజున మాజేదారుగారును, ఇతరోద్యోగులును వచ్చియుండిరి. సహకారశాఖాధికారియొకరు సహకారమునుగూర్చి యుక్తిగలిగినముతో సోదాహరణముగా ఉపన్యసించిరి. తర్వాత రెండవకాలూకాదారుగారు అల్లాఉద్దీను గారి అధ్యక్షత్వమున వ్యాయామములుకొన్ని ప్రదర్శింపబడెను. మరికొంత ఉపన్యసించినప్పుడు అధ్యక్షులుపన్యసించెను. తర్వాత పైఠాన్ సహకారసంఘము కార్యదర్శిగారు సాంవత్సరిక నివేదికను జదివి తుదవగులాబ్ చంద్ గారు కరకులు లాభమునొసంగని ఖర్చు చేయరాదని ఉపదేశించుచు ఉపన్యసించిరి.

జాబులు

భువనగిరి రఘునాయకస్వామి

ఈ భువనగిరియందు మహాదేవాలయము ప్రసిద్ధమగుచున్న [illegible] కలుగుచున్నవి. వీరికి [illegible] సంబాలో అంజనేయ [illegible] పురస్కరింపబడి [illegible] ఏకశిల [illegible], శివకోట, రామకోట, [illegible] మొదలైన ప్రాకారములు [illegible] కలుగుచున్నవి. ఇందుకు ముఖ్యకారణము సత్సంగత్వము ఇట్టి ప్రదేశ అందరును సత్సంగమార్గ మనుసరించవలెనని ప్రార్థించుచున్నాను. ఇటీవల కొందరి భక్తుల శ్రద్ధ తోడ్పడగా [illegible] రఘునాయకస్వామి ఆలయము మైపు [illegible]. ఇప్పటి యొక్క దివ్యమగు ప్రత్యక్షదర్శనము [illegible]. గ్రామములోని భక్తులందరును కొండపైనుండి [illegible] ఈ పుష్కరిణియందు జలము సమృద్ధిగానే యుండును. భగవంతుని మహిమాతిశయము తెలుపుచున్నది. ఇంతటి పుణ్యస్థలమును సేవించుకొనక ఇప్పటి హిందువుల భాగ్యహీనత [illegible]. ఒక జీర్ణదేవాలయమును సముద్ధరించుట సహస్రసాధుసంతర్పణ సమానమనియు, జీర్ణించిపోవుచున్న ఒక్క కోవెలను బాగుచేయుట వేలకొలది బలికేంద్రముల కట్టిన పుణ్యమునకు గూడ మించునని పురాణములు చెప్పుచున్నవి. కావున ఇప్పటి మహాభక్తులు [illegible] ప్రముఖులును [illegible] ప్రయత్నము [illegible] దేవాలయము అభివృద్ధి [illegible]. [illegible] సహాయము లభించును. సర్కారువారినుండి కూడ [illegible]. దేవాలయములకు గూడ సహాయము [illegible] లోకల్ ఫండునుండి కూడ సహాయము కలుగును. [illegible] కార్యరూపమున [illegible]. భగవంతుని కృపచే, భక్తుల కృషిచే అచిరకాలములోనే తూర్పుకొండలు మహాపుణ్యక్షేత్రముగా సర్వోత్కృష్టానంద నిలయముగా, ప్రకాశించుగాక యని ప్రార్థించుచున్నాను.

ఇట్లు
భక్తజనవిధేయుడు

ప్రజల మొరలు

పైరానబోకల్లురోడ్డు దుస్థితి

రోడ్డు ౧౮౫ మైళ్ల పొడవున పైరానుండి బోకల్లువరకు [illegible] చేయబడియున్నది. ఇది రాకపోకలకు [illegible] సౌకర్యముగానున్నది. ఈరోడ్డు [illegible] కొలదికాలమేయైనను జనసమ్మర్దము ఎక్కువగానున్నది. ప్రజాహితాకాంక్షులైన ప్రభుత్వమువారు [illegible] ప్రజాసౌకర్యమునకెల్లప్పుడు చాలాసంతోషించుచున్నారు. కానిదేవుడు వరమిచ్చినను పూజారి వరమియ్యడు అనునట్లు ప్రభుత్వము [illegible] అధికారుల [illegible] [illegible] ప్రజల [illegible] గడ్డి పనులు జరిగినప్పటికిని రాకపోకలకు ఇబ్బందులు కలుగుచున్నవి. [illegible] రోడ్డులో కొంతభాగము [illegible] పూడ్చి మరమ్మతు [illegible] ఇంకను [illegible] భావమున యూరకుండుట విచారకరము.

అప్పుడప్పుడు [illegible] కట్టిన [illegible] సిమెంటు [illegible] కలసిన [illegible] పైభాగమున సిమెంటుతో [illegible] ఇందువలన [illegible] బలహీనముగానున్నది. [illegible] ప్రజలు చాలా [illegible] పడుచున్నారు. [illegible] సమీపములో నున్న ఒకవంతెన [illegible] ఒకటి. [illegible] తెలియక [illegible] ఇంతలో [illegible] కాని ప్రజాహితా [illegible] [illegible] ప్రార్థించుచున్నాను.

పైరా [illegible] (ఒక పఠితుడు)

జొన్న చొప్ప పురుగు

(శింప్లిపీయారో బస్సాలీస్)

ప్రభుత్వ వార్తాంశములనుండి తెలియుచున్నది. నిజాం రాష్ట్రమున జొన్న చొప్పను నాశనముచేయు పురుగులనుగురించి దరఖాస్తులు మహబూబునగరు, నల్గొండా జిల్లాలనుండి ముఖ్యముగా కొంతకాలమునుండి విశేషముగా వ్యవసాయశాఖకు (సుమారు కేసు జిల్లాలు) వచ్చుచున్నవి. ఈనాశన కారణభూతమైన పురుగుల పోలికలను పరిశీలించుటచే, నివి జొన్న చొప్ప పురుగులని, నిశ్చయమైనది. ఈపురుగు ఇదివరకెన్నడును హిందూదేశములో నుండెక్కడను, ఇప్పుడు మన నైజాము రాష్ట్రములోను చెన్నపురి రాజధానిలోను ఉన్నట్లు తీవ్రముగా నున్నట్లు తెలియదు, ఇందులకు కారణము సులభముగా గ్రాహ్యమయినది కాదు. ఈపురుగును పరిశోధనాలయములో పోషించినదానినిబట్టి దీనియొక్క జీవితచరిత్ర ఈదిగువ తెలుపబడినది. పూర్తిగా పెరిగిన ప్రాకుడుపురుగు రమారమి ౧½ అంగుళము పొడుగుండును. అదిపచ్చగాను, శరీరముపై కేలితైన తెల్లని జిగిబిగి పొడుగుగీతలుగలిగి ముదురుగోధుమ వర్ణరంగులో నుండును. ఇవి సాధారణముగా తిండిపోతులుగాక పోయినను, అపరిమిత సంఖ్యాకములగుటచే నష్టము యెక్కువగలుగుచున్నది. ఈ ప్రాకుడుపురుగులు జొన్న, చొప్ప, ఆకులపైననే ఎక్కువగాయుండును, చొప్పతినుచు దానిలోనే అవి పాలు మారుచుండును. పూర్తిగా పెరిగిన ప్రాకుడుపురుగులు గూళ్లుకట్టుకొనును. ఈగూళ్లు చిన్న ఖర్జూరపుకాయల పోలియుండును. ఇట్లు గూడుకట్టుకొనునట్టి పదిరోజుల కాలము యినపిదప రెక్కలపురుగు వెలువడును. ఇది తెలికైన గోధుమవన్నెగలిగి జొన్న. చొప్ప. కదల్చినప్పుడు సులభముగా నెగిరిపోవును. కాని యీరెక్కలపురుగు వెలుతురులోనికి యెప్పుడును రాక, జొన్న, చొప్ప, వానిలోనే దాగియుండును, అక్కడనే సుంగ, ఆడరెక్కలపురుగులు రెండును కలసినతరువాత గుడ్లనుండి ప్రాకుడుపురుగులు వెంటవెంటనే కొసలుగా వృద్ధిచెందును. ఈ విధముగా కొలత్రియమునందే యీపురుగులయొక్క తరములు కొన్ని ఏర్పడును. ఇదృష్టవశాత్తు ఈపురుగులు చేయుచున్న పయిరుల నాశనము లేదు. పీలవన యీ ప్రాకుడుపురుగులు యొండిన ఆకులముల నే తినును. అట్టి స్వభావముకలది.

దీనిని నివారించుపద్ధతిని అనుభవరూపమున పెట్టగలుగుటకు చాలాయిబ్బందులు యెదురుకొనుచున్నవి. ఏలనన యీచొప్పను ముఖ్యముగా పశువుల మేతగా నుపయోగింతురు. అందుచే యీ ప్రాకుడుపురుగుల చంపగలిగిన శక్తివంతమైన ఏ విషపుమందులను జల్లుటను వీలుకల్గకున్నది. మరియు యీచొప్పకట్టలను గాలిలో వామిగావేయుటచే విషవాయు ప్రయోగము అవలంబనీయముగాదు. మూయుబడిన స్థలమత్యవసరమగుటచే ప్రత్యేక వ్యయపూరితముగు పద్ధతులచే విషవాయుప్రయోగ మొనరింపవలసి వచ్చును. కావున, మనము స్వభావసిద్ధముగా సాధారణమైన ఉపాయములచేతనే యీబాధను నివారింపవలసి యున్నది. యీక్రింద మనసహరింపబడిన పద్ధతి లోకోపకరముగ జనులు పెట్టబడగలవు.

౧. జొన్న, చొప్ప, వామిని పురుగుతగిలినదని తెలిసినవెంటనే తెరచి విశాలముగా పరచవలెను.

౨. ప్రతి చొప్పకట్టను ఒకరాయిమీద గాని, కట్టె మొద్దుమీద గానికొట్టి బాగుగా దులపవలెను.

౩. యీ ప్రాకుడుపురుగులు చొప్పలో విడివిడిగానుండుటచే వని వెంటనే పట్టుతప్పినవై క్రింద రాలిపడును. అట్టి సమయమునందు చాలా గూటిపురుగులు కూడా రాలిపడును. వీటినన్నిటిని సులభముగా ప్రోగుచేసి కొద్దిగా గ్యాసునూనె కలిపిన నీళ్లకుండలో పడవేయుటచే చంపగలుగుదుము

౪. ఇట్లు దులపబడిన చొప్పకట్టలను, కొంతకాలము వరకు ప్రతిదినము గ్రీష్మము సూర్యరశ్మిని ఆరవేయవలెను. ఇందువలన లోపల దాగిన రెక్కలపురుగులు బయటికి పారిపోవును. రెక్కలపురుగులను పోనిచ్చినచో గుడ్లనుండి ప్రాకుడుపురుగులవేగాక రెక్కలపురుగులనుగూడ చంపుట యనవసరము.

పయిన చెప్పబడిన నివారణపద్ధతి నవలంబించుటచే రైతులకేమియు ఖర్చు తగులకుండుటయేగాక వ్యయపూరితమగు విషవాయు ప్రయోగపద్ధతులవలె ప్రత్యేక నిపుణతతో నేమియు పనిలేక సే, యీచొప్ప నాశనము ఆపబడి యీపురుగు నివారింపబడి. ఇప్పుడిదెట్లు ఉపయోగించుచున్నట్లే, ఛీకిత్సరూపము సుచాల్సిన, కాబోవు వేసంగికాలము కరవుసమస్యను చాలవరకు పరిష్కరింపగలుగుదుము.

నాశనమొనరింపబడిన చొప్పయందుమ రసాయన పరిశోధనలవలన పశువుల మరణకారణభూతముకాగల ఎట్టివిషమునులేదని నిరూపించబడినది. యీ పురుగునుగురించి ఇంకను పరిశోధనలు జరుగుచున్నవి.

కాలమాన నివేదిక

ఆర్దిబెహెష్తు ౩౧ తో ముగిసినవారము

శీతోష్ణస్థితి

ఈవారమంతయు ఎండలు ఎక్కువగానుండెను. ఆకాశము నిర్మలముగానుండెను. వానలులేవు.

పైర్లు

రబీపంటకోత కొన్నిచోట్ల పూర్తియగుచున్నది. అనేకస్థలములలో చాలావరకు పూర్తియైనది. తారీకు వంటకోతకు సిద్ధపడుచున్నారు. ఖరీఫుపైరుకు భూములు సిద్ధము చేయబడుచున్నవి.

వ్యవసాయ సాధనములు

త్రాగుటకు నీరును, మేయుటకు మేతయు లభించుచున్నవి. కరీంనగరు, ఔరంగాబాదు, మహబూబునగరు, ఉస్మానాబాదులలో కొన్నిచోట్ల పశువులవ్యాధికలదు.

ధాన్యములధరలు

రాష్ట్రమునకంతయు సరాసరిగ ధాన్యముల చిల్లరధరలు క్రిందివిధముగనుండెను:—

గోధుమలు	హాలీ రూ ౧ కి	౮	శేర్లు	
బియ్యము	,,	,,	౯	,,
జొన్నలు	,,	,,	౧౯	,,

మలేరియా తగ్గుదల, స్ఫోటకము హెచ్చుట

హైద్రాబాదు నగర మునిసిపాలిటీకి లోబడిన ప్రదేశములో ఆర్దిబెహెష్తు ౧౦ తో అంతమగువారములో మలేరియావలన ౯ గురు మరణించిరి, స్ఫోటకమువలన ౧౩ గురు మరణించిరి, ౨౫ వ తేదితో అంతమగువారములో మలేరియావలన ౧౦ గురు మరణించియు, స్ఫోటకమువలన ౧౭ గురు మరణించిరి, మొదటివారములో ముగ్గురు తరువాతవారములో ఒకరును మరణించిరి. ఇతరగ్రామములతో కలసి మొదటివారములో మొత్తము చావులు ౧౩౭, రెండవవారములో ౩౦౫, మొదటివారములో మొత్తము పుట్టుకలు ౨౫౭ రెండవ వారములో ౨౭౫.

ఫర్వర్దీ నెలలో నగరమునందు ౧౧౨౮ మంది యీవ్యాధివలన బాధితులై సర్కారీ వైద్యాలయములో చేరినట్లు, యీవ్యాధి క్రమముగా నగరమున తగ్గుచున్నట్లును సర్కారీ రిపోర్టువలన తెలియుచున్నది.

మలేరియా నివేదిక

ఫర్వర్దీ ౧౩౪౩ ఫ.

౧౩౪౩ ఫర్వర్దీనెలలో హైదరాబాదునగరమున అచ్చటచ్చటనుండు సర్కారు ఆసుపత్రులలోను, ఇతరౌషధశాలలోను మలేరియావ్యాధిగలవారు మొత్తము ౧౨౦౩ మంది చికిత్సనుపొందిరి. యీఅంకెలవలన మలేరియా బాధ ననుభవించువారిసంఖ్య క్రమక్రమముగా తగ్గుచున్నట్లు తెలియగలదు మలేరియాఅధికారులవారు ౧౫౫౫ ఇండ్లలోనికి ప్రవేశము లభించలేదు. ముఖ్యముగా కాలిబండా, లాల్ దర్వాజా, బీబీబజారు, లోహారఖానాలలోనున్న యిండ్లలోనికి అధికారులు రానియబడలేదు.

నిజదనవమాసములో ఆయాచోట్లలో ౧౫౫౯ బావులు తూకీ చేయబడెను. యాకత్పురములో వీధిసౌకర్యమునకై ౨ నల్లాగొట్టములను ఏర్పరచినారు. నగరమందన్ని చోట్లను బావులు, సంపులు, మురికినీటకాల్వలు అనేకపర్యాయములు ప్యారిస్ గ్రీనుతోను చమురుతోను శుద్ధిచేయబడినవి. బావులు పరిశుద్ధముగా నుంచబడుటచేతనే మలేరియారోగముతగిలినవారిసంఖ్య తగ్గినది.

మూసీనదియు. హుసేన్‌సాగర్ చెరువున్ను శుద్ధిచేయబడి సరిగా నుంచబడుచున్నవి. సుల్తాన్‌షాహీలోను, మొగల్పురములోను మీర్ జుమ్లా చెరువుల క్రింది వరిపొలము లుండుటవలన దోమలు ఎక్కువగుచున్నవి.” అని ప్రభుత్వవార్తాంశములనుండి తెలియుచున్నది.

హాలీ కల్దారు మారకము

(మిస్టర్. జి. రఘునాథ్‌మల్ బ్యాంకరుల)

నూరు కల్దారు రూపాయల కొనుగోలు
ధర హాలీ రూ. ౧౧౬-౮-౦

నూరు కల్దారు రూపాయల అమ్మకపు
ధర హాలీ రూ. ౧౧౬-౧౧-౦

హైదరాబాదు

బజారు ధరలు

(కోడూరపు లక్ష్మీనరసయ్య, ఉస్మాన్‌గంజ్)

8—4—1934

గోధుమలు:—జెలాల్య మొదలు పల్లా1కి			12- 8-0
,,	వరకు	,,	13- 4-0
బియ్యము:—దొడ్డువి	మొ	,,	10- 8-0
,,	వరకు		10-12-0
,, నానకరాంలు కొత్తవి	మొ	,,	11- 8-0
	వరకు	,,	12- 8-0
డిటో	పాతవి మొ		13- 0-0
,,	వరకు	,,	14- 0-0
,, క్రిచిసాంబారులు	కొత్తవి	,,	11-12-0
	వరకు		12- 0-0
డిటో	పాతవి	,,	15- 0-0
,, రామసాగరాలు	కొత్తవి	,,	10- 4-0
డిటో	పాతవి	,,	11-12-0
,, పిచోడీలు	మొదలు	,,	20- 0-0
డిటో	వరకు	,,	25- 0-0
కందులు	చిన్నవి	,,	8- 0-0
కందిపప్పు	పెద్దది	,,	12- 8-0
	చిన్నది	,,	11-12-0
పెసలు		,,	8- 0-0
పెసలపప్పు		,,	18- 8-0
నల్లపెసలు	...	,,	5- 4-0
మినుములు	...	,,	7- 0-0
మినప పప్పు	...	,,	12- 4-0
ఉలవలు	...	,,	4- 4-0
జొన్నలు	...	,,	7- 4-0
శిరిసెనగలు	...	,,	11- 4-0
సిరిసెనగ పప్పు	...	,,	14- 4-0
పుప్పు	...	,,	11-12-0
తవుడు	...	,,	8- 0-0
పత్తిగింజలు	...	,,	6-12-0
అలచందలు	...	,,	7- 0-0
అనుములు	...	,,	6- 0-0
బఠానాలు	...	,,	6- 8-0
బెల్లము		,,	14- 0-0
ఎఱ్ఱచక్కెర	మొదలు	,,	18- 8-0
వేరుసెనగ గింజలు	చిన్నవి మొ	,,	8- 0-0
	వరకు	,,	8- 4-0
పసుపు		,,	13- 4-0
మిరపకాయలు	మొదలు	,,	45- 0-0
	వరకు	,,	50- 0-0
చింతపండు	మొ	,,	6- 0-0
	వరకు	,,	6- 8-0
మెంతులు మంచివి 16 శేర్లకు		,,	1- 8-0
అల్లం 12 శేర్లకు	మొదలు	,,	1- 0-0
	వరకు	,,	1- 4-0
వేరుశెనగనూనె	శే 12 కి		2- 2-0
నెయ్యి	శే 40కి		35- 0-0
తెల్లగడ్డలు	మొ శే 12 కి		1- 0-0
ఎఱ్ఱగడ్డలు పల్లా1కి	మొదలు		4- 0-0
	వరకు		5- 0-0
మద్రాసు చక్కెర	దొడ్డుది		12- 6-0

తగింపుచందా

౧ ఖుర్దాదు ౧౩౪౩ ఫ॥ నుండి ౧తీరు ౧౩౪౩ ఫ॥ వరకు, అనగా ఖుర్దాదు నెలలో క్రొత్తగాచేరు చందాదారులకు, సంవత్సరమునకు రు. ౬-౦ ౦లకే మాపత్రిక పంపెదము. మంచి సమయము. ఆల సించినచో తరువాత నిరాశచెందెదరు.

వ్యవస్థాపకుడు

చందా దారులకు.

ఈక్రిందిచందాదారులకు పత్రికను వి. పి. గా పంపుచున్నాము. చందాధనముచెల్లించి వి. పి తీసుకొనగలరని ప్రార్థన.

వ్యవస్థాపకుడు.

౫౬ ౪౪ ౪౯ ౧౧౫ ౧౪౬ ౪౭౨ ౨౦౧ ౪౭౧ ౨౦౫ ౨౨౪ ౪౬౧ ౨౧౯ ౫౨౯ ౪౪౯ ౪౪౬ ౪౭౩ ౨౨౩ ౪౩౦ ౪౩౪ ౪౪౫ ౪౭౫ ౪౯౨ ౩౪౪ ౫౨౬ ౩౪౫ ౭౩౩ ౧౭౩ ౭౩౪ ౧౭౭ ౨౯ ౨౦ ౩౭ ౬౪౦ ౧౧౬ ౩౧౬ ౪౨౭ ౪౫ ౪౬ ౨౭౮ ౪౮౬ ౪౦౭ ౫౬౯ ౨౩౭ ౨౨ ౫౮౨ ౬౮ ౪౧ ౫౨ ౫౫ ౫౯ ౪౨౨ ౪౭౨.

విలేఖకులకు సూచన.

ఈక్రిందివార్తలు వరంగల్ జిల్లావి ఎవరుపంపిరో సంతకముగాని పత్తాగాని లేనందున ప్రకటించుటకు వీలులేదయ్యెను. అవ్రాసినవారు తమ పేరు పత్తాలనుపంపి తామీవార్తల బంపినామని తెలియజేసినవెంటనే ఈవార్తల ప్రకటింపగలము.

౨౫-౩-౧౯౩౪ నాటి వార్త—

(౧) కొండపర్తిలో ప్రభుత్వాజ్ఞ లేనిదే తాటిచెట్లు కొట్టుట.

౩౦-౩-౧౯౩౪ నాటి వార్త—

(౨) గోవిందరాజుల తిరునాల.

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ చైత్ర బ॥ ౧౦

సోమవారము

కళావంతుల సంస్కరణము.

బందరు పురమున ౨౫—౩—౧౯౩౪ నాడు జరిగిన ఆంధ్రదేశ కళావంతుల సంస్కరణసభయొక్క కార్యక్రమము ఉత్సాహ పూరితముగానుక్రియాప్రాధాన్యమును గుర్తించిన దిగాను నున్నది. ఉపోద్ఘాత సంఘాధ్యక్షునియొక్కయు అధ్యక్షునియొక్కయు ఉపన్యాసములందును తీర్మానములందును కళావంతులు జీవితములను సాంఘికముగాను నైతికముగాను పునీతముచేయుటకు తగినటువంటి కొన్ని ముఖ్యసూచనలు గలవు. ఆసభ జయప్రదముగా జరుగుటన్లు చేసిన ముఖ్యప్రోత్సాహకు లందరు కళావంతుల కులమునకు చెందినవారగుటచే, ఆత్మోద్ధారణయందు తమకున్నట్టి యుక్తమైన శ్రద్ధయుండెను గావున, చేయబడిన తీర్మానములు వట్టి ఆడంబరములుగాక త్వరలోనే తీవ్రకార్యరూపమును ధరించగలవని నమ్మవచ్చును.

ఈ తీర్మానములలో మొదట రెండు ముఖ్యభాగములను చేయవచ్చును. ఒకటి కళావంతులనైతిక పతనమునకు ప్రోత్సాహకరములగు ఆచారములను మానవలసినదని తోడిసంఘముల వారికిప్రార్థన. రెండవదికళావంతులపిల్లలనుపడపు వృత్తి తకియారుచేయువారినిశిక్షించుటకై చట్టము యొక్క సాహాయ్యమును బొందుట. శారదాశాసనమువలెనేపడపువృత్తి నిర్మూలనచట్టమున్ను అక్షరమాత్రములుగా నిల్చిపోవుటకు అవకాశమెక్కువగలదు. అట్లుచట్టము నిరుపయోగము కాకుండ సరిగా నమలులో నుంచబడుటకై విజిలెన్సుకమిటీలు (పరిశోధన సంఘములు) ఏర్పడవలయునను సూచనయు, ౧౮ సంవత్సరములలోని కన్యలను బహిరంగముగ దేవాలయములలోగాని వివాహాదికార్యములలోగాని నృత్యగీతములకు ఉపయోగించినపుడు పడపు వృత్తికి పెంచుచున్నట్లు ఎంచవలసినదిగా శిక్షాస్మృతిని సవరించవలెనను సూచనయు ముఖ్యములైనవి.

బ్రిటిషు యిండియాలో ఆంధ్రులలో మొదట యితరులును పిమ్మట కళావంతులు స్వయముగాను ఈ కళావంతులలో వేశ్యావృత్తిని నిర్మూలించుటకై అనేకవిధముల పోరాడుచుండగా మనరాష్ట్రమందు అటువంటి ప్రయత్నమేదియు కానరాదు. మన రాష్ట్రములో ఈ దురాచారములేదనియా? లేకపోలేదు. ౧౯౩౧ వ సంవత్సరపు మర్దుంషుమారి లెక్కలప్రకారము ప్రధానముగా పడపువృత్తి నవలంబించు వారైననేమి, ఒకరికిరింద ఆవృత్తిని ఆచరించువారైననేమి—మొత్తము ఈవృత్తివలన బ్రతుకువారి సంఖ్య మనరాష్ట్రమున కంతయు ౧౨౨౧౨. ఈసంఖ్య సంపూర్ణముగా తృప్తికరమైనదిగాదనియు వాస్తవములో ఇంతకంటె ఎక్కువమంది అవృత్తివలన జీవించువారు గలరనియు తలచవచ్చును. ఇవుడున్న లెక్కలప్రకారమైనను ఇందులో ౭౫౪౬ మంది (అనగా నూటికి ౬౪ మంది) ఈ దుర్వృత్తిచే జీవించువారు తెలుగుజిల్లాలలోని వారై యుండుట మన నిజాంరాష్ట్రాంధ్రులకు సహింపదగినదికాదు.

రాష్ట్రభాషలలో బ్రాడ్ క్యాస్టింగ్

మన రాష్ట్రము అచిరకాలములోనే బ్రాడ్ క్యాస్టింగు లాభములను పొందగలదని తెలిసికొని సంతోషింపనివారుండరు. ప్రభుత్వమువారు ఆలాభములను సమకూర్చు విషయమై ఆలోచించుచున్నారని ప్రధానామాత్యవర్యులగుహిజ్ యక్సలెన్సీ మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దరుగారు నల్లగొండ షొరాసందర్భము లో తెలిపియుండిరి. ఈ విషయమున ప్రభుత్వమువారు చాలాశ్రద్ధవహించుచున్నారనియనేకులమరల వార్తలు తెల్పుచున్నవి.

ఇవుడు ఎక్కువగా సంతోషింప దగిన విషయమేమనగా నిద్యాసంబంధమైన ఏర్పాట్లలోపలగాక ఆయాప్రాంతములలో ఎక్కువగా వాడుకలోనుండు భాషలలో బ్రాడుక్యాస్టింగు నిర్వహింపబడునట. ఆయాప్రాంతీయ భాషలలో బ్రాడుక్యాస్టు నిర్వహింపబడనిచో ధనమంతయు ఖర్చుపెట్టియు దానివలన కలుగవలసినంత ఎక్కువలాభము కలుగదు.

ఇంకొక్కప్రశ్న ముఖ్యమైనది యేమనగా ఎటువంటివిషయములు బ్రాడ్ క్యాస్టింగ్ ద్వారా ప్రజలకు తెలియచేయబడును అనునది. ప్రభుత్వమువారు జ్ఞానశూన్యులగుప్రజలకువిజ్ఞానమునిచ్చునట్టియు, ఉత్సాహమునుకలిగించునట్టియు, సంస్కృతిని బోధించునట్టియు ప్రతివిషయమును కూడ ఏనిర్బంధముగాని లేక ప్రజలకుబ్రాడ్ క్యాస్టింగ్ ద్వారా అందనిచ్చుచో బ్రాడ్ క్యాస్టింగ్ వల్ల ఎక్కువలాభమును పొందినట్లగును. అట్లుకాక అందులో అనవసరమైనకొన్ని నిర్బంధములవలనఆటంకముగల్గుట వైకొవారికి ఆడంబరమును ప్రదర్శించుటకై నవీననాగరికతాపద్ధతి నవలంబించినట్లగును.

ఆంధ్రయిన్సూరెన్సుకంపెనీ

ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ పదిహేండ్లనను జరుగకపూర్వమే సొంతభవనములో ప్రవేశముకాగల్గుట ఆంధ్రులు సంతోషింపదగిన విషయము. ఆంధ్రయిన్సూరెన్సు కంపెనీయొక్క పనిని పరిశీలించినచో అందులో ముఖ్యముగా దోచునది ఒడిదుడుకులులేని క్రమాభివృద్ధి. స్థాపింపబడిన వెంటనే మిక్కుటముగా విజృంభించినతర్వాత వెంటనేనశించుటకన్న వివేకముతో ముందువెనుకలజూచుచు క్రమాభివృద్ధినిసాధించుటయే శ్రేష్ఠమైన మార్గము. దీనికి ఆంధ్రయిన్సూరెన్సు కంపెనీ తార్కాణము.

కూలినగోడక్రింద మరణించుట

సికంద్రాబాదు రెజిమెంటుబజారులో ఇటీవల అప్పుడు కాస్తదమాస్టుపరము కట్టుచుండగా, ౪౫ సంవత్సరముల వయస్సుగల పనిగాడు పనిచేయుచుండిన గోడ కూలిపోయినందున హాహాకారము చేయుచు క్రిందబడి చనిపోయెను.

ఆయుర్వేద వైద్యుడు

స్వామి శ్రీనివాసశాస్త్రి యను వైద్యుడు ఆళ్వారునుండి వచ్చియున్నాడు. ఇతడు తీరనియున్నను వ్యాధులను బాగుచేయగలవాడట. సేటు జి. రఘునాథమల్లుగారివద్ద విడిదియట!

ప్రకటన.

ఇందుమూలకముగా అందరికి తెలియజేయుట ఏమనగా పడకంటి బాలకిష్టయ్య వల్ద శీతారామయ్య (ఫీలుఖానా) గారున్ను వి. యస్ బుచ్చయ్య (సిద్ధంబరుబజారు)గారున్ను కలసి పాత్తులో దుకాణము పెట్టియుండిరి. కాని 28-8-34 తేదిన సదరు బాలకిష్టయ్యదుకాణమునుండి వేరు అయి పోయినాడు గనుక సదరుకిష్టయ్యనుండి ఎవరైన ఇచ్చిపుచ్చుకొనుట జరపినచో సదరుదుకాణముయొక్క ఖాతాలో జమఖర్చుకాజేరదు. దుకాణము జిమ్మెదారికాదు. పొత్తులోవున్న దుకాణమునందు అమలులేనటువంటి జమాఖర్చునుగురించి ఆయనచేసిన లేణ్‌దేణ్‌లకున్ను అలాయిదా అయినతరువాత ఆయనచేసినలేణ్‌దేణ్‌లకునుపొత్తులోయున్న సదరుదుకాణము జిమ్మెదారి యుండజాలదు. మరిన్ని యీదుకాణమునకు ఆయనవల్ల రావలసియున్నప్రైకము విషయములో వేరువిధముగా అనగా దివాని ఫౌజ్దారీ కారవాయీలమూలముగా రాబట్టుకొనబడును. సదరు కిష్టయ్యను అలాయిదాచేసినసంగతి అందరికితెలిసియున్నను హెచ్చరిక కొరకని అందరికి వ్రాతపూర్వకముగా తెలుపబడినది. ఇందు ఒకముసన్నా పడకంటి బాలకిష్టయ్యకు యివ్వబడినది.

టి. వెంకటేశ్వరరావు,
వకీలు.

స్థానిక వార్తలు

హైదరాబాదుకు బ్రాడ్ కాస్టింగ్ సుఖము

తెలుగు, మహారాష్ట్ర కన్నడము ఉర్దూ ప్రసారము

[illegible]

అగ్నిప్రమాదము

[illegible]

యువరాజాగారి కాశ్మీరు దేశ ప్రయాణము

౧ ఖుర్దాదునాడు యువరాజావారు ... కాశ్మీరు దేశమునకు వెళ్లిరి.

[illegible]

రామచంద్రనాయకు, ఎం. ఏ. ...గారి

[illegible]

[illegible]

టప్పా కార్యాలయములకు ...

[illegible]

పురపాలక సంఘసభ్యత్వమునకై ఒక అభ్యర్థి

హైదరాబాదు నగరపు మునిసిపాలిటీలో ఉండవలసిన సభాసదుడుగా ఎన్నుకొనబడుటకై ... వారు అభ్యర్థిగా నిలబడినారు.

కరోడ్గిరి పన్ను మాఫీ

మెసర్సు ... కరోడ్గిరి పన్ను చెల్లించవలసి ... అనుగ్రహపూర్వకముగా ... ఇచ్చినారు.

పోస్టాఫీసు కచ్చేరీలు

ప్రభుత్వ కార్యాలయములన్నియు ౧ ఖుర్దాదునుండి ఉదయము ౭గం.నుండి ౧గంటవరకు ఉండగలవు.

బొంబాయినుండి వచ్చుట

... బొంబాయినుండి ఇటీవలనే తిరిగివచ్చిరి.

హైదరాబాదు సివిలు సర్వీసు సంఘముయొక్క

ఈసంఘముయొక్క ... వారు సాధారణ ... చేసి నవాబ్ ... మహమ్మద్ జమానుగారి ... విచారము ... ఆటంకేయబడెను.

బగ్దాదు యాత్రికుడు

బగ్దాదునగరమునుండి ... హైదరాబాదు వచ్చియున్నారు. ... తాను చూచిన విషయములను గ్రంథముగా వ్రాయుచున్నారు.

సదరు నాజం కోత్వాలి

వీరు ... వెళ్లియుండిరి ఇటీవలనే తిరిగివచ్చిరి.

అరబ్బుల రాయబారము

అరబ్బు దేశముల ... రాయబారము ... తెలియుచున్నది.

కావలెను

మాకార్యాలయములో గుమాస్తాగా పనిచేయుటకొక ఉర్దూ తెలుగు బాగుగావచ్చినవారు కావలెను. యోగ్యతనుబట్టి వేతనమియ్యబడును. అభిలాషులు యీక్రింది విలాసమునకు దరఖాస్తులు పంపుకొనవలెను.

మేనేజరు
గోలకొండ పత్రికాలయము

శాసనోల్లంఘన మా విమేయబడుట

మహాత్ముడు దానిని తన కే వదలివేయవలెను.

స్వరాజ్యపక్షమునకు మహాత్ముని ఆశీర్వచనము

ఢిల్లీనుండి పాట్నాలో మహాత్మునివద్దకు పోయినవారితో కాంగ్రెసునాయకుల రాయబారము ఢిల్లీసభయొక్క తీర్మానములను చర్చించినందున ఫలితముగా ఇప్పుడు రాజకీయ రంగములో మరియొకసారి గొప్పమార్పు కలుగనున్నది. ఢిల్లీలో కాంగ్రెసు నాయకులుకొందరు స్వరాజ్యపక్షమును పునరుద్ధరించుటకు తీర్మానించిరి. ఆతీర్మానమును గాంధిగారు తమ సొంతఅభిప్రాయములో యిష్టము కానప్పటికిని శాసనోల్లంఘనము చేయజాలని కాంగ్రెసువారు స్వరాజ్యపక్షము ద్వారా నిర్మాణ కార్యక్రమమును కొనసాగించుటకు తామడ్డుపడనని స్పష్టము తనసాధ్యమైనంతవరకు ఆపక్షమునకు తోడ్పడగలనని మాటయిచ్చినాడు. ఈవిధముగా ఈనూతన స్వరాజ్యపక్షమునకు నాయకుడుగా కనబడుచున్న డాక్టరు అన్సారిగారు పక్షమునకు మహాత్ముని ఆశీర్వచనమును సంపాదించుకొనినారు.

మహాత్ముడు తనతీర్మానమును డాక్టరు అన్సారిగారికి పంపినఒకలేఖలో తెలియబరచినాడు. „స్వరాజ్యపక్షపునరుద్ధరణము అనగ (ఢిల్లీలో కాంగ్రెసునాయకులసభ) వారు రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొనవలయునని చేసినతీర్మానమును నాకుసంతోషముతే. అసెంబ్లీయిప్పుడు మరల క్రొత్త ఎన్నికలు జరుగునని మీరు అన్సారిగారు చెప్పుచున్నారు. ఇప్పటిసభలలో శాసనసభల ప్రయోజనమునుగూర్చి నాయభిప్రాయములు అందరికిని తెలిసినవే. అవి ౧౯౨౦ లో ఎట్లుండునో అట్లేయున్నవి. అయినను ఏదోయొకకారణములవల శాసనోల్లంఘనములో పాల్గొనుటకు ఇష్టములేనట్టివిగాని లేకపాల్గొనజాలనట్టిగాని మరియు అతనిగాని, వారుగాని, దేశమునకు క్షేమకరమని తలచువిధానమును అవలంబించుటకై ఒకపద్ధతిగా చేరి శాసనసభలలో ప్రవేశింపదలచినట్టియు ప్రతికాంగ్రెసువాదికిని అది హక్కేగాక విధియునై యున్నది. నైనచెప్పినయభిప్రాయమునకు విరోధముకలిగించునట్లు నేనుఅన్నివేళలను ఆపక్షముయొక్క పిలుపునువిని నాకుసాధ్యమైన సాయమునుచేయగలను.”

మహాత్ముడు స్వరాజ్యపక్షపునరుద్ధరణకు తన ఆశీర్వచనము నిచ్చినాడనువార్త అనేక కాంగ్రెసువాదులకు సంతోషముకలిగించినది. సత్యమూర్తి గారు సంతోషించినవారిలో మొదటివారు యం. ఆర్. జయకర్, మాలవ్యా, డాక్టర్ రాయ్, జి. డి. బిర్లా, ఆసఫ్ అలీ, ఇటు ఇంకనుపలువురు కాంగ్రెసువాదులును ఇతరులును మహాత్ముని ఆశీర్వచనము నకని మిక్కుటముగా సంతోషించుచున్నారు. కె. ఎం. మున్షీ గారు „స్వరాజ్యపక్షమిప్పుడు ఎన్నికలకు పోటీచేసి గెలుపొందినగతి భారతీయులకు లెంపకరమగు చట్టములను గాచేయు యంత్రాంగమునుగా నిప్రిటిషుప్రభుత్వమువారు ప్రయోగించకుండునట్లు జేయగలరు” అనిరి. మాలవ్యాగారు అప్పుడే „శాసనసభలో ఒక్కస్థానమైనను వదలకుండ పని పూనుకొనవలసినదని కాంగ్రెసువాదుల కందరికిని హెచ్చరిక నిచ్చినాడు అయితే ఇందరిలో శ్రీమతి సరోజినీదేవిగారు జాగ్రత్త జాగ్రత్తయని హెచ్చరించుచున్నారు. కాంగ్రెసులో ఏలిక లెంతమాత్రము పనికిరావుగాన కాంగ్రెసువారందరు ఏదోఒక్క తీర్మానమునకు రావలసియున్నదనియు, ఒక్కప్రక్క శాసనోల్లంఘనము చేయుచుండగా మరొకప్రక్క అదేకాంగ్రెసువారు శాసనసభలలో పాల్గొనుటవలన కాంగ్రెసు ప్రతిష్ఠ చెడుననియు, శాసనోల్లంఘనమునకు ఇక సెలవిచ్చిన తరువాత దానిని మొదట ఆజ్ఞాపించిన అఖిలభారత కాంగ్రెసుకమిటీ (ఆలిండియా కాంగ్రెసుకమిటీకి) మాత్రమే అధికారము కలదనియు సరోజినిదేవి చెప్పుచున్నది.

ఇది యిట్లుండగా డాక్టర్ అన్సారిగారు అప్పుడే స్వరాజ్యపక్షముయొక్క నిర్ణయమునుగూర్చియు, దానివిధులను గూర్చియు ఆలోచించుచున్నారు. అన్సారిగారు పాట్నానుండి ఢిల్లీకిపోవునప్పుడు అలహాబాదులో ఏప్రెలు 2 వ తేదినాడు శ్రీ మోతీలాల్ నెహ్రూగారి కార్యదర్శియగు యస్. డి. ఉపాధ్యాయగారు అన్సారిగారికి ప్రాచీన స్వరాజ్యపక్షముయొక్క స్వరూప నిబంధనలను అందించిరట. ఆసమయమున అన్సారిగారు స్వరాజ్యపక్ష పునరుద్ధరణ విషయమున ఇంక సంకోచమేదియు లేదనిచెప్పిరి.

మహాత్ముని నిశ్చయమును తెలిసికొన్న బాబురాజేంద్రప్రసాదు తనఅభిప్రాయమును తెల్పు నొక వాఙ్మూలములో ౦ఖమున అన్సారిగారు „నేనిక స్వరాజ్యపక్ష నాయకుడను కాంగ్రెసువారి నందరిని కలకత్తాలో ఢిల్లీలో జరిగినవానికంటె పెద్దదగు నొకసభకు పిలువవలసి యున్నది. ఇది ఏప్రిలుఆఖరునో మార్చిమొదటనో జరుగగలదు. అప్పుడు ఆపక్షమవలంబింపవలసిన కార్యప్రణాళిక ఏర్పాటుచేయబడును, ఆపక్షమునకొకకార్య నిర్వాహకవర్గ మెన్నుకొనబడును. ప్రాచీనస్వరాజ్యపక్షనిబంధనలలో కొన్ని ప్రస్తుతావసరములకు మార్పులుచేయబడును.” డాక్టరు అన్సారిగారి వాఙ్మూలములో మరియొక ముఖ్యవిషయ మేమనగా మహాత్మా గాంధిగారు స్వరాజ్యపక్షమునకు హృదయపూర్వకముగా సహాయముచేయుట కంగీకరించినందువలన కాంగ్రెసులో విభాగములు కలుగునేమో యనుభయము తొలగిపోయినది; కాంగ్రెసులో వివిధపక్షములకు ఐకమత్యము కలుగుటకు అవకాశమేర్పడినది; స్వరాజ్యపక్షముప్రస్తుతావసరములకు కొన్నిమార్పులతో పునరుద్ధరింపబడినగానే ఇప్పుడు దేశములో రాజకీయముగా కనబడుచుండు స్తబ్దతను విద్యాధికుల అసంతృప్తిని తొలగించుటకు వీలగును. ప్రభుత్వము వారు చేసిన కఠినశాసనములను రద్దుచేయుటకును తెల్లపత్రికద్వారా రాజ్యాంగమును నిరాకరించుటకును స్వరాజిస్టులు చేయు పోరాటములో దేశమంతయు వారికి తోడ్పడుచున్నదని మేము త్వరలోనే ప్రకటింపగలము అని అన్సారిగారు చెప్పిరి.

దానిని నా కేవదలుము

గాంధిమహాత్ముడు స్వరాజ్యపక్షపునరుద్ధరణ నాశీర్వదించిరను వార్తవలన ఆశ్చర్యసంతోషములు కల్గుచుండగా పూర్వమే మహాత్మునినుండి మరియొక ఆశ్చర్యకరమైన తీర్మానము వెలువడినది. మహాత్ముడు కాంగ్రెసువారి నందరిని శాసనోల్లంఘనమును త్యజించవలెనని కోరినాడు. ఆసందర్భమున వాఙ్మూలములో విషయములు గలవు:—

మహాత్ముని వాఙ్మూలమునకు మూలము సత్యాగ్రహాశ్రమ వాసులతోను ఆచటనుండు సహోదరులతోను స్వయముగా చేసిన సంభాషణలోను ముఖ్యమైనదేదనగా మహాత్మునికి చిరపరిచిత మిత్రుడగు నొకఆశ్రమ మిత్రుడు తనకిష్టమైనదేదో చదువుకొనుచు జైలుపాలలో తనకు పెట్టినపని చేయలేదను విషయము ఇదిసత్యాగ్రహ నిబంధనలకంతయు విరుద్ధమైనది. „నాకా స్నేహితుని మనసుటకంటె ఎక్కువయిష్టుడు. కాబట్టి ఆతడట్లు చేసెనని తెలియుటవలన అతనిలోపముకంటె ఎక్కువగా నాలోపమేనాకు గోచరించినది అన్నిటికంటె నేను తని దౌర్బల్యము నెఱిగియుండుమని తాతలచినట్లు చెప్పినాడు నాకు తెలియదు నాయెడ అంధత్వమే తప్పించుకొనినదిగాదు వెంటనే ప్రస్తుతమునకు క్రియలో నేనొక్కడే శాసనోల్లంఘనపక్ష ప్రతినిధిగా నుండ తలని గ్రహించితిని. ఎవరియందైనను సత్యాగ్రహము చేయువారు ఎంతమందివచ్చిన అంతసంతోషమైనను సత్యాగ్రహాందోళనము సజీవముగా నుంచుటకు ఒకడైనను చాలునని నేను పూర్వము చెప్పియుంటిని ఇప్పుడు నేను నాహృదయమును ఎంతోదూరము విచారించగా ఇప్పటి పరిస్థితులలో ఒక్కడే—అదియును నేనే మతిఎవరును లేరు—ప్రస్తుతమున శాసనోల్లంఘన బాధ్యతనంతయు భరించినచో పూర్ణస్వరాజ్యమునకు సాధనముగా అది జయము గాంచగలుగు అనుతీర్మానము తేలినది ”

„ఆశ్రమవాసులతో చేసిన సంభాషణలవలన నేను నాహృదయశోధన చేసికొనగా స్వరాజ్యమునకై—సాధనముగా ప్రత్యేక కష్టనివారణలకు గాదు—శాసనోల్లంఘనమును కాంగ్రెసువారందరును ఆపియుంచవలసినదని నేను వారికి సలహాయియవలెనను తీర్మానమేర్పడినది. వారు దానిని నాకేవదలవలెను. శాసనోల్లంఘనశాస్త్రమును నాకంటె తనకెక్కువగా తెలియునని చెప్పుకొనగల్గి ఆటివిశ్వాసమును కలిగించగలవాడు మరియొకడు జన్మించువరకు నాజీవితకాలములో మరెవ్వరైనను దానిని అవలంబించదలచుచో నాకులోబడియే అవలంబింపవలెను. సత్యాగ్రహమును నేను సృజించి నేను ప్రారంభించినవాడను గాన నేనియభిప్రాయము నిచ్చుచున్నాను. కాబట్టి ఇది కవిమోదము నేనుగాని నాయాజ్ఞ మంచింకమునగాని నాకులోబడినవారైననుస్వరాజ్యమును సాధించునుద్దేశ్యముతో శాసనోల్లంఘనము చేయవలసివచ్చిన కాంగ్రెసువారందరు శాసనోల్లంఘనమును మానివేయవలసినది ఇండియా స్వరాజ్యమునకై చేయుపోరాటము చెడకుండుటకుఇది శ్రేష్ఠతమమైన మార్గమని నానమ్మకము.”

సంస్థాన సంరక్షణశాసనము

[illegible] చర్చ

శ్రీ [illegible] తేది

[illegible]

[illegible] ప్రతిపాదనము

[illegible]

రాజాబహాదూరు కృష్ణమాచారిగారు

[illegible]

రఘువీరసింహగారు

[illegible]

[illegible]

[illegible]

అబ్దుల్ రహీంగారు

[illegible]

రెండవనాటిచర్చ

[illegible]గారు

[illegible]

[illegible]గారు

[illegible]

సి. [illegible]. రంగయ్యంగార్ గారు

[illegible]

సర్ మహమ్మద్ యాకూబ్ గారు

[illegible]

సర్ [illegible]గారు

[illegible]

[illegible]గారు

[illegible]

మౌలానా [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

సంస్థానవార్తలు

బరోడా వార్తలు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

మైసూరులో [illegible]

[illegible]

[illegible]

[illegible]

జయపూరు వ్యవసాయదారుల కష్టములు

[illegible]

వింతలు విశేషములు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

మూలధనము ... ... రూ	౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన మూలధనము	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు. "	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో [illegible] రూ ౧౦౦౦ రూ [illegible] రూ ౫౦౦౦, రూ ౧౦౦౦౦ల వరకు పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా [illegible] క్రొత్త సేవింగ్సు బ్యాంకు పద్ధతి ప్రవేశపెట్టినాము. అందుండి పట్టును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (దక్కన్). జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్).

పాలిసీలు హామీనామా పై తప్పక [illegible] నివ్వబడును

స్టార్ పాలిసీలు [illegible] అపాయములు [illegible] లాభములు [illegible] వివరములకు వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. జి. అస్యూరెన్సు

కంపెనీ లిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి — హనంకొండ (దక్కను)

వి. యస్. శాస్త్రి,
[illegible]
[illegible]

— [illegible] —

దిక్కులేని [illegible] (గ నోకిల్లర్) వ్యాధికి

క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గనోకిల్లర్ (రిజిష్టర్డు)

[illegible]

ఏజంటు— డాక్టరు డి. యస్. జస్సాని [illegible] బొంబాయి ౪.

Agent.— D. J. PARIKH & Co, Station Road, Secunderabad

అపాయ శకునము

[illegible]

అపాయశకునములు

[illegible]

ఆతంకనిగ్రహమాత్రిల

[illegible] ౧౦ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఆతంకనిగ్రహఫార్మసి,

హెడ్ ఆఫీసు:
జన్మనగర్ (కథియవార్)
బ్రాంచి ఆఫీసు:
[illegible], బ్రాడ్వే, మద్రాసు.

క్రొత్తరికార్డులు

FT. [illegible] FT. 8050. [illegible] FT. 8186 [illegible] FT. 8183, [illegible] FT. 8233, [illegible] FT. 8028. [illegible]

[illegible]

ఏజెంటు:— డి. జి. చిమలిగి
[illegible] హైదరాబాదు (దక్కను)

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-1
ఉచ్చల విషాదనాటకము	0-12-0
శివరహస్య	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
పంచాంగోద్ధరణ	0-6-0
[illegible] వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
[illegible]	0-1-0
[illegible] (హరికథ)	0-1-6
[illegible] చరిత్ర	0-0-6
రఘునాథ	0-1-6
[illegible]	[illegible]
పంచముల చరిత్ర	[illegible]
[illegible] చరిత్ర	[illegible]
క్రొత్త [illegible] 100 కి	2-0-0
ప్రామిసరీనోట్లు "	2-0-0

వలయువారు,—
గోలకొండపత్రికాలయము [illegible]
హైదరాబాదు (దక్కన్).

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభము పొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు.

EG. No. N. 45 Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.